క్లుప్తంగా

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



పిల్లలను ప్రైమరీ స్కూల్ వద్దకు తీసుకెళ్తున్న సీడీపీఓ శ్రీదేవి, ఐసీడీఎస్ సిబ్బంది

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండలోని అంగన్‌వాడీ కేంద్రం–2లో సోమవారం గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా జరుపుకున్నారు. సీడీపీఓ శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్‌వాడీ కేంద్రంలో విద్య పూర్తి చేసిన పిల్లలతో కలిసి ప్రాథమిక పాఠశాల వరకు ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ ఆ పిల్లలందరినీ చేర్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శ్రీదేవి మాట్లాడారు. పిల్లలు బాగా చదువుకునేలా ప్రోత్సహించేందుకే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హరిశ్రీ , సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మీదేవి, ఆయా ధనలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉరవకొండ గవిమఠం ఆవరణలో అనాథ శవం



సంఘటనా స్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న ఎస్‌ఐ

ఉరవకొండ: స్థానిక గవిమఠం ఆవరణలో 60 ఏళ్లున్న యాచకుడు సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ జనార్దన్ నాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడికి బంధువులు ఎవరూ లేకపోవడంతో మేజర్ పంచాయతీ సిబ్బంది సహకారంతో పోలీసులు, ఆపద్బాంధవ ట్రస్టు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఉరవకొండ డిపో అధ్యక్షుడిగా ఓబుళేసు నియామకం



ఉరవకొండ ఆర్టీసీ డిపో ఎన్‌ఎంయూ నూతన కార్యవర్గ సభ్యులు

ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ డిపో పరిధిలో నేషనల్ మజ్దూర్ యూనిటీ (ఎన్‌ఎంయూ) డిపో నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్‌ఎంయూ జిల్లా కార్యదర్శి ప్రతాప్‌నారాయణ ఆధ్వర్యంలో యూనిటీ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో డిపో అధ్యక్షుడిగా ఓబుళేసు, కార్యదర్శిగా నారాయణస్వామి నియమితులయ్యారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా ఎన్‌ఎంయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రిస్వామి, జోనల్ సంయుక్త కార్యదర్శి రెడ్డి, జిల్లా చైర్మన్ సూరిబాబు మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఎన్‌ఎంయూ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

గుమ్మఘట్ట: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. మండలంలోని పూలకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ కష్టపడి ఇష్టంగా చదివితే విద్యలో రాణించి అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటారని తెలిపారు.

రోడ్డుపై వ్యాపారం.. ట్రాఫిక్‌కు అంతరాయం



గాంధీ సర్కిల్‌లో నడిరోడ్డుపై తోపుడు బండ్లు ఉంచి వ్యాపారం చేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని గాంధీ సర్కిల్ (పాత టవర్ క్లాక్)లో నడిరోడ్డుపై తోపుడు బండ్లు ఉంచి వ్యాపారాలు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. వాహనదారులు రాకపోకలతోపాటు పాదాచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వినాయక సర్కిల్‌కు వెళ్లే మార్గంలో రోడ్ల పైనే పండ్ల వ్యాపారులు బండ్లు ఉంచి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. గాంధీ సర్కిల్ నుంచి ఓబుళాచారి రోడ్డుకు వెళ్లే మార్గంలో మసీదు వరకు రోడ్డుకు ఇరువైపులా వ్యాపారం చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది.

‘అనంత’ అభివృద్ధి కోసమే పాదయాత్ర

- కాళ్లు బొబ్బలొచ్చినా.. నా సంకల్పం ఆగదు
- మాజీ ఎంపీ తలారి రంగయ్య



ముద్దినాయనపల్లిలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలు మరింత బాగుపడాలనే తాను తాపత్రయ పడుతున్నానని మాజీ ఎంపీ, పీఏసీ సభ్యుడు డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. సోమవారం కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి నుంచి ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభమైంది. ముద్దినాయనపల్లి, కాపర్లపల్లి, పీటీఆర్‌పల్లి, వర్లి, తూర్పు కోడిపల్లి గ్రామాల మీదుగా పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆర్డీటీని కాపాడటమే లక్ష్యంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర 13వ రోజుకు చేరుకుంది. కళ్యాణదుర్గం మండలంలో ముడాయనపల్లి గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కాపర్లపల్లి, పీటీఆర్ పల్లి, వర్లి, ఈస్ట్ కోడిపల్లి గ్రామానికి చేరుకుంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. గ్రామాల్లో అడుగడుగునా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు ఆర్డీటీ చేసిన సేవలపై రంగయ్య ఆరా తీస్తూ ముందుకు కదిలారు.

కాళ్లు బొబ్బులెక్కినా....

ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ కోసం పాదయాత్ర చేస్తున్న తలారి రంగయ్య కాళ్లకు తీవ్రమైన బొబ్బులెక్కినా లెక్కచేయకుండా పాదయాత్ర చేయడం పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. తన సంకల్పం కేవలం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ సాధన మాత్రమేనని తలారి రంగయ్య స్పష్టం చేశారు. స్థానిక నాయకులు శివారెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ ఐ సుధీర్, పార్టీ అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎంపీపీ భీమేష్, వివిధ మండలాల కన్వీనర్లు ఎంఎస్ రాయుడు, జీకే రాయుడు, పాలబండ్ల చంద్ర శేఖర్ రెడ్డి, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, లోకేష్ రెడ్డి, వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు యాదవ్, పాతలింగ, కామక్కపల్లి మల్లి, ఎస్.తిప్పేస్వామి, బిక్కిహరి, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, జేసీఎస్ కన్వీనర్లు రాము, అంజి, వివిధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు నాగలక్ష్మి, సునీత, సర్పంచులు సోమశేఖర్, చంద్రనాయక్, నగేష్ నాయక్ , ఎంపీటీసీలు ధనుంజయ, వెంకట్రామ్ నాయక్, సీనియర్ నాయకులు శివారెడ్డి, కేశవ గౌడ్, నాగలక్ష్మి, బూసెప్ప, సర్దానప్ప, తిప్పన్న, వలి, ఈశ్వరయ్య, సూర్యనారాయణ, శివలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుధా, లక్ష్మన్న, నారాయణస్వామి, వెంకటేశులు, తిప్పయ్య, అంజి, ఓబిలేశు, హరీష్, వంశీ, నాయక్, సోమశేఖర్, మంజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్డీటీపై ఆంక్షలను వెంటనే ఎత్తేయాలి

వజ్రకరూరు: ఆర్డీటీపై కేంద్రం ఆంక్షలు వెంటనే ఎత్తేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రలో ఉరవకొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు డిష్ సురేష్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సుశీలమ్మ, ఎస్సీసెల్ ఉరవకొండ మండల అధ్యక్షుడు రమేష్, నియోజకవర్గ నాయకురాలు వసంతమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బషీర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సుంకన్న, ఎర్రిస్వామి వర్లి గ్రామం వద్ద సంఘీభావం తెలిపారు.



తలారి రంగయ్య పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న మేధావుల ఫోరం సభ్యులు



వృద్ధులకు నమస్కరిస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



కోడిపల్లి సమీపంలో పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న ఉరవకొండ మార్కెట్ యార్డు మాజీ చైర్ పర్సన్ బోయ సుశీలమ్మ



పీటీఆర్‌పల్లి వద్ద పాదయాత్ర చేస్తున్న తలారి రంగయ్య, పార్టీ నేతలు తిప్పేస్వామి, ఉమా, ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు

ఆర్డీటీ మూతపడితే కరువు తప్పదు

కళ్యాణదుర్గం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ మూతపడితే కరువు తప్పదని వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శంకరయ్య అన్నారు. కళ్యాణదుర్గం మండలం పీటీఆర్ పల్లి గ్రామంలో తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్రకు శంకరయ్యతో పాటు కళ్యాణదుర్గం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కట్టుబడి తనీషా, నియోజకవర్గ అధ్యక్షులు బాబు, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు దాసిరెడ్డి సోమవారం తమ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. ఆర్డీటీ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ కోసం ఈనెల 4 నుంచి 19 వరకు చేసిన పాదయాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. జిల్లా ప్రజలు, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పుట్టపర్తి సత్యసాయి బాబా, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌లు మాత్రమే కష్టపడ్డారన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ మాజీ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బోయ సుశీలమ్మ, మాజీ డైరెక్టర్ బషీర్, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు సురేష్, ఎస్సీసెల్ రమేష్, మహిళా నాయకురాలు వసంతమ్మలు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం



చెత్త కుప్పల్లో ఉన్న పందులు

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో జనావాసాల మధ్య పందులు తిరుగుతుండడంతో అపరిశుభ్రత నెలకొంటోంది. మురుగు గుంతలు, చెత్తకుప్పల్లో ఆవాసాలు ఏర్పరుచుకొని ఉంటున్నాయి. వీధుల్లోనూ తిరుగుతుండడంతో రోగాలొస్తాయని గ్రామస్తులు భయపడుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు

బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ క్రాస్ నుంచి గోవిందవాడకు వెళ్లే రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలు ఓ వైపునకు ఒరిగిపోయాయి. ఎప్పుడు పడిపోతాయో అన్నట్లుగా ఉన్నాయి. ప్రస్తుతం వీస్తున్న ఈదురు గాలులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

సంక్షిప్త సమాచారం

కూడేరు వ్యవసాయాధికారిగా శుభకర్

కూడేరు: కూడేరు వ్యవసాయాధికారిగా శుభకర్‌ను అధికారులు నియమించారు. ఆయన సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ఉరవకొండ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న విజయకుమార్ కళ్యాణదుర్గం డివిజన్‌కు బదిలీపై వెళ్లారు. అనంతరం ఏఓ శుభకర్ సిబ్బందితో సమావేశమయ్యారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కృష్ణమూర్తి



ఉరవకొండ:ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ బాలుర, బాలికల కళాశాల ప్రిన్సిపాల్‌గా మాల కృష్ణమూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆరేళ్లుగా ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న మమత కుందుర్పి జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. కుందుర్పి ప్రిన్సిపాల్ కృష్ణమూర్తిని ఉరవకొండకు బదిలీ చేశారు.

ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్‌గా సుశీల

కూడేరు: ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్‌గా సుశీల నియమితులయ్యారు. సోమవారం సూపర్‌వైజర్‌గా ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈమె బెలుగుప్ప మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సూపర్ వైజర్లు అరుణ, రాజేశ్వరిలు ఉరవకొండ మండలానికి బదిలీపై వెళ్లారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా మధుసూదన్



బెళుగుప్ప: మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా మధుసూదన్ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీటీ మహబూబ్ పీరా కల్యాణదుర్గం ఆర్‌డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లి ఉద్యోగ విరమణ చేశారు. ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న డీటీ పోస్టుకు అనంతపురం డీఎస్‌ఓ కార్యాలయం నుంచి బదిలీపై బెళుగుప్ప డీటీగా మధుసూదన్‌రావు వచ్చారు.

తహసీల్దార్‌గా రజాక్‌వలి

గుమ్మఘట్ట: మండల తహసీల్దార్‌గా రజాక్‌వలి సోమవారం బాధ్యతలు చేపట్టారు. తాడిపత్రి నుంచి ఇక్కడికి బదిలీపై రాగా, ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు డి.హిరేహాళ్ మండలానికి బదిలీపై వెళ్లారు. తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు.

వెల్‌నెస్ సెంటర్‌కు వెళ్లాలంటే భయం..భయం



ఉదిరిపికొండలో వెల్‌నెస్ సెంటర్ ముందు పెరిగిపోయిన పిచ్చి మొక్కలు

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండలో వెల్‌నెస్ సెంటర్ చుట్టూ పిచ్చి మొక్కలు పెంచుకున్నాయి. అందులో విష పురుగులు సంచరిస్తున్నాయి. వైద్యం కోసం ప్రజలు వెల్‌నెస్ సెంటర్‌లోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. వృద్ధులైతే పిచ్చిమొక్కలు దాటాలంటే అవస్థలు పడుతున్నారు. వెల్‌నెస్ సెంటర్ చుట్టూ విపరీతంగా మొక్కలు పెరిగి అపరిశుభ్రత నెలకొంది. అయినా అధికారులు పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదిలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు



జగన్ అంటే నమ్మకం...బాబు అంటే మోసం పుస్తకావిష్కరణ చేస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య, పార్టీ నేతలు



ఉరవకొండలో జగన్ అంటే నమ్మకం ..బాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు

- మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: ఏడాదిలోనే రాష్ట్రాన్ని చంద్రబాబు భ్రష్టు పట్టించారని, కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో అరాచకం సృష్టిస్తున్నారని మాజీ ఎంపీ తలారి రంగయ్య విమర్శించారు. సోమవారం కళ్యాణదుర్గం మండలం కాపర్లపల్లిలో ‘5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు వెన్ను పోటు’..... ‘జగన్ అంటే నమ్మకం...చంద్రబాబు అంటే మోసం’ అనే పుస్తకాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది వ్యవధిలోనే పరిపాలనపై ప్రజలు తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఏడాది 2019–20లోనే ప్రజలకు జగన్ అంటే నమ్మకం ఏర్పడిందన్నారు. శాంతి, సుస్థిరతతో పాటు లా అండ్ ఆర్డర్ పటిష్టంగా అమలు చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, ఆర్‌బీకే, వైద్య సేవలు అందిస్తూ కొత్త నాందీకి పునాదులు వేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన 2024–25లో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అరాచకం సృష్టిస్తున్నారని విమర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ పోలీసులను తమ పనులకు వినియోగిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, బాలికలపై వేధింపులు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం కొందరికే అమలు చేస్తూ రాష్ట్రంలో ఉన్మాద రాజకీయాలకు తెరలేపారని ఆయన మండిపడ్డారు. అనంతరం జగన్ అంటే నమ్మకం...బాబు అంటే మోసం పుస్తకం క్యూ ఆర్ కోడ్ రూపంలో కూడా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ స్కాన్ చేసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశత్వాన్ని ప్రశ్నించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ ఆంజినేయులు, పార్టీ మండల కన్వీనర్లు గోళ్ల సూరి, హనుమంతరాయుడు, ఎంఎస్ రాయుడు,సర్పంచులు చంద్రనాయక్, శివన్న, వివిధ విభాగాల అధ్యక్షులు నాగలక్ష్మి, సునీత, దొడగట్ట మురళి, రామాంజనేయులు, రామిరెడ్డి, ఎస్.తిప్పేస్వామి, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్, కేశవ్‌గౌడ్, లక్ష్మన్న, శంకుతలమ్మ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలన్నీ బూటకం

ఉరవకొండ: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను నిలువునా మోసం చేసిందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల అశోక్ తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ‘జగన్ అంటే నమ్మకం బాబు అంటే మోసం’ పుస్తకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, వైఎస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పార్టీ రాష్ట్ర నాయకులు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, ఓబన్న, మాజీ జెడ్పీటీసీ సభ్యులు తిప్పయ్య మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉరవకొండ నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి, అక్రమాలకు తావివ్వకుండా డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయన్నారు. కూటమి ఏడాది పాలనలో పేదలకు పింఛన్ తప్ప ఏదీ ఇవ్వలేదన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రజలను వంచిస్తు రాష్ట్రంలో 67 లక్షల మంది అర్హులు ఉంటే 37.70 లక్షల మందికి మాత్రమే లబ్ధి చేకూరిందన్నారు. సీఎం చంద్రబాబు పాలన చేత కాక అబద్ధాలు చెబుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ కన్వీనర్ ఎర్రిస్వామిరెడ్డి, ఆసీఫ్, మల్లి, జోగి వెంకటేష్, లత్తవరం గోవిందు, శర్మాస్, చిన్న భీమా, సోమశేఖర్, చిన్నా, అమర్నాథ్, జిలాన్, కమ్మటి రామాంజి, కురుబ ప్రకాష్, రంజాన్ సాహెబ్ పాల్గొన్నారు.

బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళదాం

కణేకల్లు: చంద్రబాబు మోసాలను ప్రజల్లో తీసుకెళదామని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జెడ్పీ సభ్యురాలు స్వగృహంలో ‘జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం’ పుస్తకం, పోస్టర్లను వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో సూపర్‌సిక్స్ హామీలతోపాటు ఎన్నో హామీలిచ్చారన్నారు. అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయినా అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో కణేకల్లు వైస్ సర్పంచు పెద్ద దేవర నబీషా, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు, సర్పంచులు బోయ రవి, భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచు లోకేష్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు సంగప్ప, లాలుస్వామి, నర్మాస్, కెంగుట రామిరెడ్డి, బోయ నాగరాజు, హనుమంతు, రామాంజనేయులు, అంజేష్, చిక్కణ్ణ, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.



జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకం విడుదల చేస్తున్న నాయకులు

హైమాస్ లైట్ల నిర్వహణ అస్తవ్యస్తం



ప్రధాన రహదారిలో ఒకటి వెలిగితే మరొకటి వెలగని హైమాస్ లైట్లు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన హైమాస్ లైట్ల నిర్వహణను మున్సిపల్ అధికారులు గాలికొదిలేశారు. పట్టణంలోని లక్ష్మీబజార్ నుంచి అనంతపురం రహదారి, వినాయక సర్కిల్, మొలకాల్మూరు రోడ్డు తేరుబజారు వరకు 90 హైమాస్ లైట్లు ఉన్నాయి. వీటిలో దాదాపు 30 లైట్లలో ఒకటి వెలిగితే మరొకటి వెలగడం లేదు. దీంతో ప్రధాన రహదారిలో సరైన లైటింగ్ లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అనేక వీధుల్లో దీపాలు వెలగక చీకట్లు అలుముకున్నాయి. శివారు కాలనీల్లో పరిస్థితి ఘోరంగా ఉంది. గౌడ ఇందిరమ్మ కాలనీలో వీధిదీపాల కొరతతో అంధకారంతో సతమతమవుతున్నారు.

గోదాము కాదు.... ఇదీ కార్యాలయమే!



గోదాములో కొనసాగిస్తున్న వ్యవసాయశాఖ కార్యాలయం

కణేకల్లు: కణేకల్లు వ్యవసాయశాఖ కార్యాలయానికి నేటికీ పక్కా భవనం లేదు. వ్యవసాయశాఖ గోదాము ఉంటే అందులోనే అధికారులు కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. రేకులషెడ్ కావడంతో వేసవిలో ఉక్కపోత ఉంటుంది. ఎక్కువసేపు కూర్చోవడం కష్టమే. గత్యంతరం లేక అధికారులు ఈ గోదాములనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

జరుట్లరామలింగేశ్వరుడికి అభిషేకాలు





అలంకరణలో జరుట్ల రామలింగేశ్వరస్వామి , వజ్రకరూరులోని భోగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

వజ్రకరూరు: మండలంలోని జరుట్ల రాంపురంలో సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు, రుద్రాభిషేకం, అర్చనలు, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం కూడా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వజ్రకరూరులోని నగరేశ్వర స్వామి,భోగే శ్వరస్వామి, రామేశ్వరస్వామి ఆలయాల్లోనూ పూజలు చేశారు.